# ఎంజీఐటీలో ఒక రోజు సెమినార్



జ్యోతి వెలిగించి సెమినార్‌ను ప్రారంభిస్తున్న అతిథులు

**నార్సింగ్, డిసెంబర్ 21 (ఆంధ్రజ్యోతి):** గండిపేటలోని ఎంజీఐటీ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం మ్యాథమెటిక్స్ అండ్ హ్యూమానిటిస్ విభాగం వారు "టీచర్ ఆఫ్ పెర్ఫార్మర్" అనే అంశం పై ఒక రోజు జాతీయస్థాయి సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఇఫ్లు హైదరాబాద్ ప్రొఫెసర్ సలివెంద్ర జయరాజ్, నాన్‌పార్మల్ కోర్స్‌డిన్ ముఖ్య అతిథిగా ఆంధ్రా సైకాలజీ, ప్రిలాన్స్ టీచర్ డాక్టర్ రామకృష్ణ, ప్రిన్సిపల్ కె. జయశంకర్ హాజరైనారు. సి.ఎన్.ఎ. చంద్రరావు పదవి విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ సదస్సులో జయరాజ్ మాట్లాడుతూ టీచర్స్ ఎల్లప్పుడు నేర్చుకుంటూ బోధించాలని తెలిపారు. జయశంకర్ మాట్లాడుతూ టీచర్లు ఎల్లప్పుడు సుశిక్షకులై అంకిత భావంతో విద్యాబోధన చేయాలని కోరారు. సదస్సులో కళాశాల అధ్యాపకులు, ఇతర కళాశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.